విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పేజి నెం. 8
సోమవారం 8, డిసెంబరు 2025

చాపరాయి జలవిహారిలో పోటెత్తిన పర్యటకులు...

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక ప్రాంతమైన అందాల చాపరాయి జల విహారిలో ఆదివారం పర్యటకులు పోటెత్తారు. దీంతో చాపరాయి జలవిహారి ప్రదేశమంతా సందడిగా మారింది. ప్రధానంగా ఆదివారం కావడంతో వేలాదిమంది పర్యటకులు తరలివచ్చారు. పర్యటకులు తరలిరావడంతో చాపరై జలవిహారి రద్దీగా మారింది. దీంతో చిన్నపాటి చిరు వ్యాపారస్తులకు కూడా క్రయవిక్రయాలు బాగా జరిగాయి. డిసెంబర్ నెల కావడంతో అనేకమంది పర్యటకులు తరలివస్తున్నారు. జల విహారిలో తరలివచ్చిన పర్యటకులు వారి వారి కుటుంబులతో, వారి వారి స్నేహితులతో ఫోటోల బిజీలో ఉన్నారు. జలా విహారిలో వచ్చిన పర్యటకులు జలవిహారిని తిలకించి ఆనందంగా గడిపి వెనుతిరి గారు.

మంచు ముసుగులో దుంబ్రిగుడ...

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక ప్రాంతమైన చాపరాయి జల విహారికు ఆనుకొని ఉన్న దుంబ్రిగుడ మండల కేంద్రంలో తీవ్రమైన పొగ మంచు ఆదివారం ఉదయం కప్పబడి ఉండడంతో అరకు పాడేరు ప్రధాన రహదారి, మండల కేంద్రం అంతా మంచు ముసుగులో ఉంది. పొగ మంచు ఎక్కువగా కప్పబడి ఉండడం వల్ల మండల కేంద్ర వాసులు చలి తీవ్రత వల్ల బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలో కప్పబడిన మంచు 9 గంటల వరకు ఉంటుంది. 9 దాటిన తరువాత ఎండ కాస్త వస్తుంది. దీంతో మండల కేంద్రవాసులు ఉదయం బయటకు రాలేని పరిస్థితి ఏర్పడు తుంది. మరి కొంతమంది చలి తీవ్రత తట్టుకోలేక కర్రలతో అగ్గి మంటలు పెట్టి చలి కాస్తుంటారు. దట్టమైన పొగ మంచు వల్ల తెల్లవారుజామున బయటకు వచ్చిన మంచు ప్రభావం వల్ల జలుబు దగ్గు వంటి సోకే ప్రమాదం వల్ల రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఏదిఏమైనా పొగ మంచు ఎక్కువగా ఉంటే తెల్లవారుజామున వచ్చే వారు తగు జాగ్రత్తలు తీసుకోక తప్పదు.

నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణ సామాగ్రిని జమాల్ ఖాన్ వితరణ

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు మండల కేంద్రంలోని మెడికల్ కాలనీలో నివాసం ఉంటున్న ఒడియా కమ్యూనిటీకి చెందిన నాగుల లక్ష్మి అనే నిరుపేద కుటుంబం నివాసయోగ్యం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ను ఇంటి నీ నిర్మించుకునేందుకు సహాయం అర్థించడం జరిగింది. దానికి ఆయన వెంటనే స్పందించి లక్ష్మి కుటుంబానికి ఆసరాగా ఇనుప పైపులు సిమెంటు రేకులను జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది. అడిగిన వెంటనే సహాయం చేసిన జమాల్ ఖాన్ను లక్ష్మీ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, వ్యవసాయ కమిటీ సభ్యుడు సాల్మన్ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అడహాక్ యూనిట్ చేయూత

స్పందన చేయూత ఫాండేషన్ ఫాండర్ చైర్మన్ 'ఈపూరి బుచ్చిరాజు'

విశాలాంధ్ర-జీకే వీధి : నాగరిక ప్రపంచానికి దూరంగా కొండ కోనల్లో పేదరికంలో ఉన్న ఆదిమ వాసులకు చేయూతనివ్వాలని సంకల్పించడం జరిగిందని స్పందన చేయూత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఈ పూరి బుచ్చిరాజు తెలిపారు. ఆదివారం అల్లూరి జిల్లా జీకే వీధి మండలం రంపుల గ్రామంలో ఉన్న పాఠశాలలో నర్సీపట్నం యూత్ హాస్టల్ అడ్ హాక్ కమిటీ సమన్వయంతో గిరిజనులకు వివిధ వస్తువులు అందించి చేయూతని ఇచ్చారు. ఈ సందర్భంగా స్పందన చేయూత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఈ పూరి బుచ్చిరాజు నర్సీపట్నం యూత్ హాస్టల్ కన్వీనర్ పాలపర్తి సత్యానందం మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉన్న స్పందన చేయూత ఫౌండేషన్ ద్వారా పేద ప్రజానీకానికి అనేక సేవా కార్యక్రమాలు చేయడంలో భాగంగానే రంపులలో పిల్లి గొంది, కొక్కితపాడు దూకులూరు బంధ వీధి చాపరాతి పాలెం పెదలంక తీయమామిడి గ్రామాల నుండి తరలివచ్చిన150 మందిగిరిజనులకు 2లక్షల రూపాయల విలువైన వివిధ వస్తువులను అందజేయడం జరిగిందన్నారు. గిరిజనులకు వ్యవసాయానికి ఉపయోగపడే కత్తులు డబ్బులు చలి దుస్తులు మంకీ క్యాప్ లు గొడుగులు చీరలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇంత పెద్ద కార్యక్రమం విజయవంతం అవ్వడానికి రోటరీ క్లబ్ వైజాగ్ స్మార్ట్ సిటీ హెల్పింగ్ హార్ట్స్ అనకాపల్లి అరుణోదయాటి ఫౌండేషన్ అభయం ఫౌండేషన్ లైన్స్ క్లబ్ స్టీల్ సిటీ మీనా హరి చారిటబుల్ ట్రస్టు తో పాటు అనేకమంది దాతలు సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన లైన్స్ పూర్వపు జిల్లా యూత్ హాస్టల్ సభ్యులు డి రాఘవేంద్రరావు చేతుల మీదుగా ఫ్లాగ్ ఆఫ్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యంగా రంపుల గ్రామంలో అనేకమంది యువత స్వచ్ఛందంగా తరలివచ్చి తమ సేవలను అందివ్వడం అభినందనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత నర్సీపట్నం యూత్ హాస్టల్ కు కన్వీనర్ లైన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ అధికారి గోపాలరావు ఫౌండర్ ఈ పూరి సీతారామరాజు ఆనంద్ కిషోర్ యోగేష్ కుమార్ , వేణు గవ్వ హరికృష్ణ, సత్య ప్రకాష్, పి సత్యనారాయణ (బుజ్జి), పి వరహాలు బాబు, పందల శివ, ఉపాధ్యాయులు పనసల రామకృష్ణ ,సర్పంచ్ పాంగి వంశీ వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, పంచాయతీ అధ్యక్షులు విరోజు త్రిమూర్తులు, వసిపరి ప్రసాదు అంగన్వాడి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిరు ధాన్యాలు, తృణధాన్యాల ఉత్పత్తులపై శిక్షణ, గిరి మహిళలకు ఉపాధి

- ముగిసిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమం
- డాక్టర్ సంగప్ప, డాక్టర్ శిరీష, డాక్టర్ రఫీ, డాక్టర్ శ్రీనివాస్‌బాబు

విశాలాంధ్ర -చింతపల్లి : చిరుధాన్యాలు, తృణధాన్యాల ఉత్పత్తులపై అందిస్తున్న శిక్షణ గిరి మహిళలకు ఉపాధి అని డాక్టర్ సంగప్ప అన్నారు. 4 ఎఫ్‌పీఓలకు సంబంధించి మండలంలోని పెదబరడ పంచాయతీకి చెందిన రాజుపాకల సమీపంలోని లంబసింగి ట్రైబల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ వద్ద ఐసిఏఆర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పనస (జాక్ ఫ్రూట్)లతో తయారు చేయగలిగిన వివిధ రకాల ఉత్పత్తుల తయారీ విధానంలో గిరిజన మహిళలకు మెలకువల పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ సంగప్ప, డాక్టర్ శ్రీనివాస్ బాబు, డాక్టర్ శిరీష, డాక్టర్ రఫీలు మూడు రోజులపాటు నాలుగు ఎఫ్ పిఓలకు చెందిన సుమారు 62 మంది గిరి మహిళలకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు, తృణధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో అవసరం అన్నారు. ప్రస్తుత కాలంలో ఏర్పడుతున్న అనేక వ్యాధులకు చిరుధాన్యాలతో తయారయ్యే వంటకాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. వీటి తయారీలో, క్రయవిక్రయాలలో గిరి మహిళలు మెలకువలు నేర్చుకోవాలన్నారు. గిరి మహిళలు వాటి తయారీపై అవగాహన పెంచుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. అల్లూరి జిల్లా పరిధిలో ఉండే గిరిజన రైతులు, మహిళలు, ఉత్పత్తిదారుల సంఘాలకు చిరుధాన్యాల వాల్యూ ఎడిషన్ పై మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో ఘనంగా

ముగిశాయి. ఈ శిక్షణ తరగతులు గిరి సిరి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఎఫ్ యు మరియు లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఎఫ్‌యుకు చెందిన గిరిజన మహిళలు, రైతులు శిక్షణకు ఉత్సాహంగా హాజరై శిక్షణలో ప్రధానంగా వివిధ రకాల పచ్చళు ్, చిరుధాన్యాలతో లడ్డు, మురుకుల తయారీ చేయడం వంటి అంశాలపై గిరి మహిళలు శిక్షణ పొందారన్నారు. ఈ సందర్భంగా తయారీ విధానంపై గిరి రైతులు, మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఐ ఐ ఎం ఆర్ గిరిజన రైతుల జీవనోపాధి మరియు ఎఫ్ పి ఓ ల బలోపేతానికి గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ లో భాగమైన ట్రైబల్ సబ్ ప్లాన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నాలుగు ఎఫ్‌పిఓలకు చెందిన గిరిజన మహిళలకు ఇవ్వడం జరిగిందని, వివిధ మండలాలకు చెందిన ఎఫ్‌పిఓ సభ్యులు ఈ శిక్షణా దిగ్విజయంగా సద్వినియోగం చేసుకున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎఫ్‌పిఓ సీఈఓ రాజేష్, కూడా సరోజ (రూతు), ఇందిరా, రాహుల్ తదితరులు సహకారం అందించడంతో శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

పూల్ గుడ పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

అంగన్వాడీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సలాది భవాని..

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని పూల్ గుడ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సలాది భవాని విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుంచే చిన్నారులకు సరైన విద్యా అందిస్తే రేపటి భవిష్యత్తుకు బాగుంటుందని చెప్పారు. చిన్నారులకు చక్కటైన విద్యతో పాటు ఆటపాటలు క్రీడలు కూడా నేర్పించాలన్నారు. చిన్నారులకు కొన్ని ప్రశ్నలు అడిగాగా చాకచక్యంగా చిన్నారులు సమాధానం చెప్పడంతో సంతృప్తి ఆమె వ్యక్తం చేశారు. ఇలాగే ప్రతి పాఠశాల లో చదువుతున్న చిన్నారులు విద్యాలో చురుకుగా ఉంటే రానున్న రోజుల్లో మరింత విద్యాభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకుల సౌకర్యార్థం పైనస్ తోటలో అందమైన ఆతిథ్యం

కృష్ణాపురం పైనస్ తోటల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పలహార శాల

విశాలాంధ్ర-చింతపల్లి : ఎన్నో ఏళ్లుగా అడవుల సంరక్షణకే పరిమితమైన అటవీశాఖ మన్యానికి వచ్చే పర్యాటకులకు అతిథి మర్యాదలు చేసేందుకు సిద్ధమవుతోంది. చింతపల్లి అటవీ శాఖ డివిజన్ పరిధిలో కృష్ణాపురం పైనస్ తోటల్లో గత ఏడాది పైలట్ ప్రాజెక్టుగా అటవీశాఖ ఎకో టూరిజం ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇందుకు ప్రభుత్వం రూ. 60 లక్షల నిధులు మంజూరు చేసింది. వన విహారి పేరిట అదనంగా మరో రూ.70 లక్షల నిధులు కేటాయించింది. ఈ నిధులతో అటవీశాఖ పర్యాటకులకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టింది. తాజాగా దూరప్రాంతాల మన్య ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు అడవిలో బస చేసే అనుభూతిని కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా కృష్ణాపురం పైనస్ తోటల్లో పూర్తిగా కలపతో కెఫెటేరియా (ఫలహారశాల) నిర్మించారు. పర్యాటకులు ఇక్కడ అల్పాహారాలు, కాఫీ, టీ వంటివి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పైనస్ తోటల్లో ప్రకృతి అందాలను ఆస్వాదించేలా ఇప్పటికే గుడారాలు ఏర్పాటు చేశారు. కుటుంబాలతో ఇక్కడకివచ్చే పర్యాటకులు వారి పిల్లలు ఆటలాడుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా చిల్డ్రన్ ప్లే ఏరియాను సిద్ధం చేశారు. మరికొద్ది రోజుల్లో వీటిని పూర్తిస్థాయిలో పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చింతపల్లి డీఎఫ్ఓ నరసింహరావు తెలిపారు.

11న ఎంపీడీవో కార్యాలయంలో కో ఆప్షన్ మెంబర్ ఎన్నిక

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండల పరిషత్తు కో ఆప్షన్ నెంబర్ ఎన్నికకు సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యం అధికారులు ఎన్నికల నోటిఫి కేషన్ ను విడుదల చేశారు.కోఆప్షన్ నెంబరు ఎన్నిక నిర్వహణకు సంబం ధించి రాష్ట్ర ఎన్నికల అధికారి నీలంసాహ్ని ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేశారు.ఈమేరకు కో ఆప్షన్ నెంబర్ ఎన్నికకు సంబంధిం చిన నోటిఫికేషన్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఆదివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని నోటీసు బోర్డులో అతికించారు.మండల పరిషత్తు కో ఆప్షన్ మెంబర్ గా ఉన్న షేక్ మదర్ సాహెబ్ ఈ ఏడాది జూలై 15వ తేదీన మృతి చెందారు.ఈనేప థ్యంలో మండల పరిషత్ కు సంబం ధించి కోఆప్షన్ మెంబర్ ఖాళీ అయిన విషయమును రాష్ట్ర మరియు జిల్లా ఎన్నికల అధికారులకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారులు తెలియజేశారు.కో ఆప్షన్ నెంబర్ ఎన్నికకు సంబంధించి ఈనెల 11వ తేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నామినేషన్ దాఖలు చేయాల్సి ఉందని ఎంపీడీవో జి పైడితల్లి పేర్కొన్నారు.అదే విధంగా మధ్యాహ్నం ఒంటి గంటకు కో ఆప్షన్ నెంబరు ఎన్నిక జరుగుతుందని తెలి పారు.మండల పరిషత్తు కో ఆప్షన్ మెంబర్ ఎన్నికకు ఎన్నికల అధికారి గా పార్వతీపురం మన్యం జిల్లా డుమా పీడీ రామచంద్రరావును ఉన్నతాధికారులు నియమించారు.

భక్తి భావం, ఆధ్యాత్మికతలపై భక్తులు అవగాహన పెంచుకోవాలి

10 గిరి గ్రామాలకు మైక్ సెట్‌లు, 30 మంది అర్చకులకు, 30 మంది నిరుపేదలకు రగ్గులు అందజేసిన అరుణానంద స్వామీజీ

విశాలాంధ్ర-చింతపల్లి : హిందూ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మిక మార్గంపై ఆదివాసి గిరిజనులంతా అవగాహన కలిగి ఉండాలని అరుణానంద స్వామీజీ అన్నారు. హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం చౌడుపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆయన గ్రామంలో వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులకు హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మిక మార్గంపై అవగాహన కల్పించారు. అధికంగా తరలివచ్చిన గిరి మహిళలు, యువకులు ధార్మిక కార్యక్రమాలకు సహకరిస్తుండటం ఎంతో ఆనందంగా ఉందని స్వామీజీ పేర్కొన్నారు. “మీరు మా సేవలకు అవకాశం ఇవ్వడం ద్వారా మాపై చూపిన నమ్మకానికి, విశ్వాసానికి, రుణపడి ఉంటామని, ఈ ప్రాంత భక్తుల భక్తి భావానికి గుర్తుగా మా చిన్న సేవలను అందిస్తున్నామని స్వామీజీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా చౌడుపల్లి, పశువుల బంధ, మొండి తృంగి, పెద్దూరు, కుదుపు సింగి, కొండవచుల , రౌతుపాయలు, ఉరిసింగి కొత్తూరు, బురిసింగి, సోలభం, ఎర్రబంద గ్రామాల భక్తులకు ఈ సందర్భంగా స్వామీజీ మైక్ సెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది అర్చకులకు రగ్గులు పంపిణీ చేయగా, మరో 30 మంది నిరుపేదలకు రగ్గులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చౌడుపల్లి గ్రామస్తులు దేపూరు వెంగళయ్య, కంత వెంకటరమణ, ఉప్పల బంగారయ్య శెట్టి (రమేష్), గంపరాయి విజయ్ కుమార్, మోహన్ రావు తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు ఆదర్శవంతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఏఐవైఎఫ్ రాష్ట్రసమితి సభ్యులు రాధాకృష్ణ

విశాలాంధ్ర-జీకే విధి : ప్రపంచ దేశాలకి ఆదర్శవంతుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలుస్తారని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జి రాధాకృష్ణ అన్నారు. జీకే వీధి మండలం దామనపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద భారత రాజ్యాంగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి సభ్యులు జి రాధాకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ మరణించి నేటికి 69 సంవత్సరాల గడుస్తున్న ఆయన విగ్రహాలపై దాడులు జరుగుతుండడం బాధాకరమన్నారు. భారత రాజ్యాంగ చట్టాలపైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు, అన్నీ వర్గాల పేద ప్రజలు అని చూడకుండా చట్టాలను చుట్టాలుగా మార్చుకొని లక్షల కోట్ల ఆస్తి అంతస్తు డబ్బు ఉందని అహంకారంతో న్యాయవ్యవస్థను కొనుగోలు చేస్తూ దాడులు అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. సాటి మనిషిని మనిషిగా చూడని అంటరానితనం ప్రాంతాలు చాలా ఏరియాలో మనం సోషల్ మీడియాలో చూస్తూ ఉండటం బాధాకరమన్నారు. దేశ అక్షరాస్యత పెరుగుతున్న నేపథ్యంలో చదువుకుంటున్న విద్యార్థులు మొదలుకొని మేధావులను కులం మతం ప్రాంతం అన్ని రంగాలలోని రాజకీయ రంగులు పులిమి స్వేచ్ఛ సమానత్వం లేకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యా వైద్యం ప్రభుత్వ పరిశ్రమలు ద్వారా విద్యార్థి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ప్రైవేటీకరణతో లక్షల కోట్లుగా వ్యాపారం చేస్తూ దేశ సంపదను సర్వనాశనం చేయడం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఓటర్లను మద్యం డబ్బులు ద్వారా మభ్యపెడుతున్నారన్నారు. విద్యార్థి యువజన మేధావులు ప్రజానీకం ఆలోచన చేసి మన దేశ రాష్ట్ర స్వేచ్ఛ సమానత్వం మనమే కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

పర్యాటకులతో కిక్కిరిసిన కొత్తపల్లి జలపాతం

రెండు తెలుగు రాష్ట్రల నుంచి పోటెత్తిన సందర్శకులు



విశాలాంధ్ర - జి.మాడుగుల : మన్యంలో ప్రముఖ కొత్తపల్లి జలపాతం ఆదివారం పర్యాటకులతో కిక్కిరిసింది. వీకేండ్ సెలవు దినం కావడంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల నుంచి భారీ ఎత్తున సందర్శకులు తరలివచ్చారు. ప్రకృతి సహసిద్ధ జలపాతం అందాలను తిలకించి పరవశించి పోయారు. చల్లటి వాతావరణంలో జాలు వారుతున్న జలపాతంలో సేదతీరారు. బండరాళ్ల మధ్యలో వెలువడుతున్న నీటిలో స్నానలు ఆచరిస్తు రోజంతా ఉల్లసంగా గడిపారు. యువత ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. అనంతరం ఇక్కడి నుంచి తారాబు, లంబసింగి పర్యాటక ప్రాంతాలకు తరలి వెళ్లారు.

చింతపల్లి గ్రామంలో రోజువారీ నైట్ పెట్రోలింగ్

వాహన దొంగతనాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతంలో పెరుగుతున్న వాహన దొంగతనాల నేపథ్యంలో రాత్రి వేలల్లో గస్తీని మరింత పటిష్టం చేస్తూ పోలీసు శాఖ అప్రమత్త చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అల్లూరి జిల్లా ఎస్.పి. అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు, స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా, సిఐ వినోద్ బాబు ల సూచనల మేరకు చింతపల్లిలో రాత్రి వేళల్లో ఎస్సై వెంకటరమణ ఆధ్వర్యంలో సైరాన్లతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. గ్రామంలోనే గాక, ఈ ప్రాంతంలో ఇటీవల ద్విచక్ర వాహనాల చోరీలు అధికం అయిన నేపథ్యంలోనూ, అదే క్రమంలోఆటోలు, ద్విచక్ర వాహనాలను ఎక్కడపడితే అక్కడ (రోడ్డుపై, మార్కెట్ ప్రాంగణాల్లో, ఇళ్ల ముందు) భద్రతా చర్యలు లేకుండా వదిలిపెట్టడం వల్ల వాహన దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో గత రెండు రోజులుగా రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తూ ఈ విషయాలను గుర్తించడం జరిగిందని ఎస్సై వెంకటరమణ తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నేరగాళ్లకు గట్టి హెచ్చరికగా ప్రతి రాత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక సైరన్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు %-% వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటరమణ మాట్లాడుతూ ప్రజల భద్రతే మా మొదటి ప్రాధాన్యత,అని . రాత్రి సమయంలో వాహన చోరీలు జరగకుండా చర్యలు కఠినతరం చేశామన్నారు. ఇకపై వాహనదారులు వారి వాహనాలను ఎక్కడైనా నిర్లక్ష్యంగా నిలిపితే కఠిన చర్యలు తప్పన్నారు. వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో నిలుపుకోవలసిన బాధ్యత, వాటికి తాళాలు వేసి భద్రంగా ఉంచుకో వలసిన బాధ్యత వాహనదారులపై ఉందని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. అదే క్రమంలో ప్రజలు కూడా అపరిచితులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, రాత్రి సమయంలో సంచరిస్తున్న తెలియని వ్యక్తులపై నిగా పెట్టాలన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతో గ్రామంలో నేరాల నివారణ మరింత సమర్థవంతంగా సాగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

రాజ్యాంగ పితామహునికి ఘన నివాళి

- భారతీయులకు సమాన అవకాశాలు కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్
- బీజేపి నాయకుడు కదుల్ల శ్రీనివాసరావు



విశాలాంధ్ర-చింతపల్లి : రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన అవకాశాలు కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ అని బీ జే పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుల్ల శ్రీనివాసరావు అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకుడు సోమేశ్వరరావు తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత గా ప్రజలందరికీ తెలిసిన వ్యక్తి బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ అన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా గుర్తింపు తెచ్చుకున్న అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా ప్రజలందరికీ ఎన్నో అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం కుల, మతాలకు అతీతంగా నేటికీ విరాజిల్లు తుందన్నారు. అటువంటి మహనీయుని ఈ సందర్భంగా స్మరించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దంపతులు

- లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులు జైలాల్ అతడి భార్య గంగి విమల
- గత నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో పనిచేసిన జైలాల్
- లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వమందిస్తున్న అన్ని రకాలు రాయితీలు అందిస్తాం
- అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్

విశాలాంధ్ర-పాడేరు : వరస ఎన్కౌంటర్లతో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులతో సహా మరణిస్తున్న తరుణంలో మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవన స్రవంతిలోకి స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ జై లాల్ అతని భార్య మాడివి గంగి లొంగిపోయారని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ అన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో పని చేసిన జై లాల్ అతని భార్య గంగి లొంగిపోయారని, మావోయిస్టు పార్టీకి పట్టున్న ప్రదేశంలో పోలీసులు కూంబింగ్ పెరగడం ఆ ప్రాంతాల్లో పోలీస్ క్యాంపులు పెట్టడం మావోయిస్టులు స్వేచగా తిరగలేక ప్రాణాభాయానికి అనేకమంది లొంగిపోతున్నారన్నారు. మావోయిస్టులకు ప్రజల్లో ఆదరణ తగ్గడం, మావోయిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవనంలోకి కలిసిపోతున్నారని ఆయన అన్నారు. మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోవాలని పిలుపునిచ్చారు. వరస ఎన్కౌంటర్లు తీవ్రమైన భద్రత బలగాల చర్యలు మావోయిస్టుల కార్యకలాపాల సమర్థ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని జనజీవన స్రవంతిలోకి కలిసి వ్యక్తిగతంగా అభివ ృద్ధి చెందాలని అదేవిధంగా తమ కుటుంబసభ్యులను అభివ ృద్ధి పదంలో నడిపించే విధంగా తోడ్పడాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం పరంగా రావాల్సిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అంతేకాక లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ ప్రయోజనంతో శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రయోజనకరమైన నైపుణ్యాలు సంపాదించేందుకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇది వారికి సుస్థిరమైన గౌరవప్రదమైన జీవనోపాధిని సాధించడంలో సహాయ పడుతుందన్నారు. మోస్ట్ పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని అనుకునే వారు గాని తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో గాని లేదా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను సహాయం తీసుకుని లొంగి పోవాలన్నారు. లొంగిపోయిన దంపతులు దొరిదో విజ్జల్ అలియాస్ జైలాల్ స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ దరో డివిజన్, సతీష్ గాడ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఎర్ర బోర్ పిఎస్ గంగానపల్లి పంచాయతీ బొడ్డేగుపాల్ గ్రామానికి చెందిన వాడని, గత నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో పని చేశాడన్నారు. జై లాల్ భార్య 20 సంవత్సరాలు మావోయిస్టు పార్టీలో పని చేసిందని 2006 లో మావోయిస్టు పార్టీ యొక్క విప్లవాత్మక గీతాలు కార్యచరణాలతో ప్రేరేపితమై మావోయిస్టు పార్టీలో చేరిందన్నారు. అనేక సంఘటనల్లో వీరు పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని రాయితీలు అందించడం జరుగుతుందన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీకోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల వివరాలు మీకోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.

రైతులకు ఉపయోగపడే గోనె సంచులు అందజేయండి

సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని దాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఉపయోగపడే గోనెసంచులను అందజేయాలని ఎంపీటీసీలు, సర్పంచులు డిమాండ్ చేశారు. ఆదివారంనాడు సీతానగరం మండలపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బలగరవణమ్మ అధ్యక్షతన జరిగింది. కోరంసభ్యులు హాజరు చాలాఆలస్యం కావడంతో సభ కూడా ఆలస్యంగానే ప్రారంభంకాగా, చాలా శాఖలకు చెందిన అధికారులు హాజరుకాకపోవడం,వచ్చిన అధికారులుకూడా డమ్మీఅధికారులు కావడంచూస్తే సర్వసభ్య సమావేశాలు అంటే ఎంతచిన్నచూపో ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. వ్యవసాయశాఖపై మాట్లాడిన సమయంలో సభ్యులంతా గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా అందజేస్తున్న గోనెసంచులలో కనీసం ఐదు శాతం కూడా ఉపయోగపడడం లేదని, అవన్నీ చిరిగిపోయి ఉండడంతో రైతుల పడే బాధలు వర్ణనాతీతం అని సభ్యులు తెలిపారు. దీనిపై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ జడ్పిటిసి సభ్యులంతా తెలిపారు. ఎంఈఓ 2 వెంకటరమణ ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమం, మన్యం డాన్స్ కార్యక్రమాన్ని, ఇతర కార్యక్రమాలు గూర్చి వివరించారు. గృహ నిర్మాణశాఖ జేఈ జానకిరామ్ కొత్తగా ఇల్లు నిర్మాణాలు గూర్చి వివరించారు. పాల్గొన్న పలుశాఖల అధికారులు వారి ప్రగతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి బాబ్జి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు,ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ఎం ప్రసాద్, పరిపాలన అధికారి వెంకటరావు, పశువైద్యశాఖాధికారి డాక్టర్ ఎస్ రామారావు, విద్యుత్ శాఖ ఏఈ పోల శశిభూషణరావు, ఉపాధి హామీ ఏపీవో బాలకృష్ణ, ఇరిగేషన్ జై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో దోనుబాయి జంక్షన్ వద్ద సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, వాహనాల్లో మత్తు పదార్థాలు తరలించరాదని అటువంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది ఎస్ఐ తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో ఏఎస్ఐ పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల దోపిడీని అధికారులు అరికట్టాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-పాలకొండ : జిల్లాలో రైసుమిల్లర్లంతా సిండికేట్‌గా మారి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మిల్లర్లు రైతుల నుంచి అదనంగా క్వింటాకు 5 కిలోలు ధాన్యం సేకరిస్తున్నారని లేకపోతే కొనుగోలు చేయమని కరాకండిగా చెబుతున్నారని అన్నారు దీంతో రైతులు ఏమీ చేయలేక అదనముగా ఐదు కేజీలు ఇస్తూ ఆర్థికంగా నష్టాలను చవి చూస్తున్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం సేకరణ చేయాలని లేదు అంటే రైతులు తరఫున ఉద్యమాలు చేసేందుకు సిద్ధమని హెచ్చరించారు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతుల సమస్యలను కల్లాల వద్దకు వెళ్లి స్వయంగా అధికారి యంత్రాంగం తెలుసుకొని న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతి గ్రామంలోనూ రైతులను కలిసి స్వయంగా వారి సమస్యలను తెలుసుకుంటుందని అన్నారు రవాణా చార్జీలు కూడా సకాలంలో చెల్లించటం లేదని గన్ని బ్యాగులు కూడా సరఫరా చేయడం లేదని రైతులు అన్నారు,మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి దలర్లను సృష్టించి రైతుల వద్దకు పంపుతున్నారని అన్నారు మిల్లు వద్దకు ధాన్యం తీసుకుని వెళ్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధర రాదని మాయమాటలు చెప్పి రైతులను భయభ్రాంతులకు గురిచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని అన్నారు రైతాంగ సమస్యలను పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమం తప్పదని హెచ్చరించారు పాలకొండ మండల పరిధి లుంబురు గ్రామంలో రైతుల తో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వావిలపల్లి వెంకటరమణ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు సాంబమూర్తి సంఘంనాయుడు గ్రామములో ఉన్నటువంటి రైతులు పాల్గొన్నారు.

పలు రైతు సేవా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి సందర్శన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలను, ధాన్యం మిల్లులను జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యము కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయాఅని రైతులను అడిగారు. ధాన్యము తరలించిన రైతులకు డబ్బులు సకాలంలో జమ అవుతున్నది లేనిది ఆరా తీశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా, సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుపై ఆరా తీశారు. ధాన్యం మిల్లులకువెళ్లి రైతుల నుండి వస్తున్న దాన్యము సేకరణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతోపాటు వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సమిష్టి కృషివలనే ముస్తాబుకు ప్రశంసలు : కలెక్టర్ డా.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ముస్తాబువిజయం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల అందరిలో పరిశుభ్రత పెంచడంలో దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డికు సిఎం ప్రశంసలు తెలియజేయడంతో ఇదితనఒక్కడి కృషి కాదని,జిల్లాఅధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వైద్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, ప్రజాప్రతినిధులందరి సమిష్టి శ్రమే ఈఫలితాలకు మూలమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ నియోజకవర్గంలో భామిని మోడల్ స్కూల్లో జరిగిన పేరెంట్ టీచర్ సమావేశంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు ముస్తాబు కార్యక్రమాన్ని ప్రశంసించి రాష్ట్రస్థాయిలో అమలుపరిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో జిల్లా కలెక్టర్ స్పందించారు.ప్రతి గ్రామం వరకు చేరేలా ఈకార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారిపాత్ర అపారమైనదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత విస్తృతమైన ప్రణాళికలతో పిల్లల ఆరోగ్య సంరక్షణను ఇంకా బలోపేతం చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య పర్యవేక్షణను నిరంతరం కొనసాగిస్తామని, ప్రజలకు నేరుగా ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాను ఆరోగ్య హామీ జిల్లాగా నిలిపే లక్ష్యంతో తమ ప్రయాణం ఆగదని కలెక్టర్ ధీమా వ్యక్తం చేశారు. ఏదిఏమైనా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి దూరదృష్టి, ఆయన అంకితభావం జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సహకారం మరువలేనిది. కలెక్టర్ ఉద్దేశ్యం పిల్లల ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహార లోప నివారణ. ఫలితం రాష్ట్రస్థాయి ఆదర్శంగా గుర్తింపు, సీఎం ప్రశంసలు. ఈనాలుగు శక్తులు కలసి ముస్తాబును రాష్ట్రస్థాయి మోడల్ కార్యక్రమంగా నిలబెట్టాయనడంలో అతిశయోక్తి కాదు. సీఎం ప్రశంసలతో మరింత వేగంగా ముందుకు తీసుకుని వెళ్తే ఇక తిరుగు ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఇదే ఇప్పుడు రాష్ట్రాన్ని కుదిపేసిన పార్వతీపురం మన్యం జిల్లా విజయ గాథని చెప్పవచ్చు.

కొత్తవలస శ్రీరామాలయం నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కొత్తవలస గ్రామంలో నిర్మించబోయే శ్రీరామాలయంకోసం ప్రభుత్వం నిధులు మంజూరుచేసినట్లు గ్రామ సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో గ్రామప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోందనీ, నిధుల మంజూరులో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర అహర్నిశలు శ్రమించారని, ఆయనకృషివల్లే ఈకల నెరవేరిందని తెలిపారు. గ్రామ ప్రజలతరపున, పెద్దల తరుపున ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ అనిత అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి నిధులు అందుబాటులోకి రావడంతో టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, త్వరలో నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. గ్రామఅభివృద్ధిలో అందరి సహకారం అవసరమని, ఈఆలయం కేవలం దేవాలయమే కాకుండా గ్రామగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.దేవదాయశాఖ అధికారులు ఆలయ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, సాంకేతిక సహాయాలు అందించడంలో ముందడుగు వేసినందుకు వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా శ్రీరామాలయం త్వరలో అద్భుతంగా ప్రతిష్ఠించి, భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తమవుతోందన్నారు. గ్రామానికి రామాలయం మంజూరులో తమతోపాటు మాజీ సర్పంచ్ వై. వాసుదేవరావు, రెడ్డి సత్యం నాయుడు, రెడ్డి గోపినాథ్, రెడ్డి అప్పారావు, గ్రామ పెద్దలు మరియు ప్రజలందరి సహకారంఅందజేశారని తెలిపారు.

జవహర్ నవోదయ మోడల్ పరీక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పెదమేరంగి కూడలిలో గల తిరుమల సాయి ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన జవహర్ నవోదయ మోడల్ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఈ మోడల్ పరీక్షకు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, జిల్లాలతోపాటు పార్వతీపురం మన్యం జల్లాలలో వివిధ మండలాల నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 400 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరై ఈ పరీక్షలో పాల్గొన్నట్లు తిరుమల సాయి ఉన్నత పాఠశాల నిర్వాహకులు రౌతు వెంకటరమణ తెలియజేశారు ఈ కార్యక్రమానికి హాజరై పరీక్షలు పర్యవేక్షించిన మండల విద్యాశాఖ అధికారి 1 ధనుకొండ గౌరు నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులలో పోటీ పరీక్షా సామర్థ్యం తెలుసుకోవడానికి ఇటువంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు ఈ పరీక్షకు వందలాది మంది పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన కొనియాడారు. కాగా ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు, నగదు ప్రోత్సాహకముతో పాటు మెమోంటూలు అందజేశారు అయితే ఈ పోటీ పరీక్షలలో ప్రథమ బహుమతి కే లిఖిత్ కుమార్ (తిరుమల సాయి హై స్కూల్,) 3000/- ద్వితీయ బహుమతి టీ హర్షవర్ధన్ (వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్)2,000/- మక్కువ , తృతీయ స్థానం పి శ్యామ సుందర రావు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మక్కువ 1,000/- లు కైవసం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు సిరాపు గోవర్ధన్ (మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల గరుగుబిల్లి) గుణుపూర్ జస్విక (మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల శిఖబడి) పువ్వల వివేక్ (మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సీతానగరం) కె దన్విత (జిపి స్కూల్ గుమ్మలక్ష్మీపురం) పెరుమాలి శ్రీవాణి (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మక్కువ) లకు, అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న, ఐదుగురు విద్యార్థులు సుర్ల జ్ఞానేశ్వరి (తిరుమల సాయి హై స్కూల్) కోలక రాఘవ (తిరుమల సాయి హై స్కూల్), పి రస్మిత (వివేకానంద స్కూల్ బీజేపురం) ఎన్ జగత్ సాయి (ప్రగతి హై స్కూల్, వీరఘట్టం) లచ్చిరెడ్డి దిలీప్ (శంకర్ స్కూల్ ఎర్రన్న గుడి) లకు కన్సోలేషన్ బహుమతులను ఇవ్వడం ఆయన తెలిపారు తిరుమల సాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఎస్.శంకర రావు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

సురేష్ కుటుంబాన్ని కురుపాం ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేట గ్రామానికి చెందిన సురేష్ పాత్రో వారి తల్లి శాంతి పాత్రో అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ఒ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అకస్మాత్తుగా తల్లిని కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సాసా కార్యక్రమాన్ని ప్రతి మూడవ శనివారం తప్పనిసరిగా నిర్వహించడంలో సర్పంచులు ఎంపీటీసీలు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు తెలిపారు. ఆదివారం నాడు సీతానగరం సర్వసభ్య సమావేశంలో ఈకార్యక్రమంపై అందరికీ తెలియజేసి గ్రామాల్లో పరిశుభ్రంగా ఉన్నప్పుడు అందరికీ మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరిచేత చేయించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బలగ రవణమ్మ, జడ్పీటిసి మామిడి బాబ్జి ,ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ , మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

కానరాని వర్మీ కంపోస్ట్ తయారీ

అంతర్ రాష్ట్ర రహదారిపై పేరుకుపోతున్న చెత్త

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలోని రాయగడ రోడ్డులో గల చెత్త దంపింగ్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్రాష్ట్ర రహదారిపై టన్నులు కొలది చెత్తను డంప్ చేయడం సరికాదన్నారు.తడి చెత్త పొడి చెత్త వేరు చేసే పరిస్థితి కానరాలేదన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ పత్తాకు లేదన్నారు. చిన్న చిన్న గ్రామాలలో చెత్త నుండి సంపద తయారీ చేసే విధానం చక్కగా అమలవుతుంటే పార్వతీపురం మున్సిపాలిటీలో మాత్రం అది కానరావడం లేదన్నారు.టన్నులు కొలది చెత్త అంతరాష్ట్ర రహదారిపై వేయటంతో ఈ రహదారిలో నిత్యం రాకపోకలు సాగించే వాహన చోధకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ చెత్త వలన సమీప జట్టు ఆశ్రమ నివాసితులు, జగన్నాధపురం తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణంలో రోజువారి తయారైన టన్నుల కొలది చెత్తను తీసుకువచ్చి శాగ్రిగేషన్ చేయకుండా రోడ్డుపై వేయడంతో పాటు, పక్కనే ఉన్న గంగసాగరంలో వేయటం వలన ఆ నీరు కలుషితం అవుతుందన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాల్సి ఉండగా అటువంటివి కాని రాలేదన్నారు. చెత్త దంపింగ్ యార్డ్ తరలింపు విషయంలో అటు వైసిపి, ఇటు కూటమి ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు.చెత్త రోడ్డుపై వేయటంవలన, చెత్త దంపింగ్‌యార్డ్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి చెత్తతో దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పాతబట్లభద్ర గ్రామంలో గజరాజులు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని బిత్రపాడు పంచాయతీ పరిధిలో గల పాత బట్లభద్ర గ్రామంలో గజరాజులు తిష్ట వేసి ఉన్నాయి. ఈ గజరాజులు గత ఐదు రోజులుగా వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ ఆదివారం ఉదయం పాత బట్ల భద్ర గ్రామానికి అనుకొని ఉన్న చెరువులో సేదతీరాయి. అయితే ప్రస్తుతం వ్యవసాయ పనులు జరుగుతున్న నేపథ్యంలో వీటి సంచారం అధికంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లాలంటే ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయం అన్నదాతలో కనిపిస్తోంది. దీంతో వీటిని తరలించాలని రైతులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కోటసీతారాంపురంలో ధాన్యం కొనుగోలును కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కోట సీతారాంపురం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా పర్యటించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను, రైతులకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ధాన్యం నూర్పిడి జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి, రైతులు, సిబ్బందితో మాట్లాడారు. ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. గోనె సంచులు, రవాణా సౌకర్యం ఆర్బీకేల నుండే కల్పిస్తున్నామని అధికారులు వివరించారు. రవాణా ఖర్చు రైతులకు అందుతుందా లేదా అని కలెక్టర్ పరిశీలించారు. రైతు సేవా కేంద్రానికి వచ్చి ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. తమ కేంద్రంలో తేమశాతం 17శాతం కంటే తక్కువగా ఉందని, ఎటువంటి సమస్య రాలేదని సిబ్బంది తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశం తర్వాత, కలెక్టర్ రైతులతో వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈప్రాంతం డ్రై ఏరియా కావడంతో రైతులు ఎక్కువ ఇబ్బంది పడకుండా, అధిక ఆదాయం కోసం రబీలో హార్టికల్చర్ వైపు మొగ్గు చూపాలని సూచించారు. హార్టికల్చర్‌లో ఆదాయం పెరుగుతుందని, ఇంత ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదని వివరించారు. రైతులు తమకు బోర్ వెల్స్ సరిగా పడటంలేదని, కెనాల్ సౌకర్యం కావాలని కలెక్టర్‌ని కోరారు. గ్రౌండ్ వాటర్ అధికారులతో మాట్లాడి, ఈ ప్రాంతంలో బోర్ వెల్స్ ఎక్కడెక్కడ పడతాయో సర్వే నివేదికలు అందజేయాలన్నారు.

ప్రమాదానికి గురైన క్షతగాత్రులకు ఆదుకున్న ఎమ్మెల్యే జయకృష్ణ

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ ఆదివారం రాత్రి అట్టలి గ్రామం దాటిన తరువాత రోడ్డుపై రెండు ఆటోలు ప్రమాదానికి గురై క్షతగాత్రులు ఈశ్వరరావు, కార్తీక్‌లను, వీరఘట్టం రోడ్డుపై వెళ్తున్న ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రమాదానికి గురైన క్షతాగాత్రులను గుర్తించి తన కాన్వాయిని ఆపి స్వయంగా ప్రమాదానికి గురైన వ్యక్తుల దగ్గరకు వెళ్లి సపరియాలను చేశారు పాలకొండ నుంచి తన స్వగ్రామమైన ఎం.రాజపురం వెళుతుండగా రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉన్న వ్యక్తులను చూసి చలించిపోయిరూ సిబ్బందితో కలిసి బాధితులకు ప్రాథమిక చికిత్సను అందించారు తన సెల్‌ఫోన్ వెలుగులతో తన జేబులో ఉన్న రుమాలు సహాయంతో రక్తాన్ని కారుతున్నచోట కట్టును కట్టేరు ప్రమాదానికి గురైన బాధితులకు ధైర్యం చెప్పి ఓదార్చి వెంటనే అంబులెన్స్ ద్వారా పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులతో చరవాణి ద్వారా మాట్లాడి మెరుగైన వైద్య సదుపాయాలు క్షతాగాత్రులకు అందించాలని సూచించారు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను చేయించారు ఎమ్మెల్యే చొరవను క్షతగాత్రులతో పాటు రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు ఎమ్మెల్యే చొరవను ప్రశంసించారు చిమ్మ చీకట్లో కటిక చలిలో బాధితులకు ఎమ్మెల్యే అండగా ఉన్న వైనం సామాజిక మాధ్యమాలలో చూసి పలువురు ఎమ్మెల్యే జయకృష్ణ చొరవను అభినందించారు.

రాధానాయుడుకి సామాజిక పరివర్తన అవార్డు

విశాలాంధ్ర-సాలూరు : మహిళలకు అన్ని రంగాలలో అండగా ఉంటున్న స్ఫూర్తి మహిళా సంఘం అధ్యక్షురాలు బలగ రాధా నాయుడు కి ఒంగోలులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో సామాజిక పరివర్తన అవార్డును నిర్వాహకులు అందజేశారని బలగరాధ ఒక ప్రకటనలో తెలిపారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఒంగోలు ఏపీ ఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఎన్జీవోల కార్యక్రమంలో గోల్డ్ మెడల్ ను ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్, ఒంగోలు ఎమ్మెల్యే జనార్ధనరావు, చీరాల ఎమ్మెల్యే మాణిక్యాల రావు, ఒంగోలు మేయర్ సత్యవతి చేతుల మీదుగా బహూకరించారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో మహిళలకు స్ఫూర్తి మహిళా సంఘం తరుపున పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అన్నివిధాల అండగా నిలుస్తున్నందుకు తనకు అవార్డు అందజేసి సత్కరించినట్లు తెలిపారు. మహిళల సేవలో స్ఫూర్తి మహిళా సంఘం ముందువరుసలో ఉంటుందన్నారు. అనునిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మహిళల చట్టాలు, హక్కులు కోసం అవగాహన కల్పిస్తూ మహిళలను చైతన్యవంతులగా స్ఫూర్తి మహిళా సంఘం తీర్చిదిద్దుతుందని నిర్వాహకులు కొనియాడారన్నారు. సామాజిక సేవ, మహిళల సాధికారతకు కృషి చేసినందుకు గాను తనకు ఈ అవార్డు లభించందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా విశిష్ట సేవలు అందిస్తున్న పలు ఎన్జీవో సంఘాల ప్రతినిధులు హాజరయ్యారని పేర్కొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ఉపాధి క్షేత్ర సహాయకునికి తీవ్ర గాయాలు...

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం - గొరడ ప్రధాన రహదారి లో బుడ్డెమ్మఖర్జ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలలు బలంగా ఢీ కొట్టిన ఘటనలో కిచ్చాడ పంచాయతీ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు గోళ్ళ గౌరీశంకర్ కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలం నుంచి కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పార్వతీ పురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. బుడ్డెమ్మఖర్జ లో శుభకార్యానికి వెళ్లి స్వగ్రామమైన పట్టాయి దొర వలస వస్తుండగా కురుపాం నుంచి కొళ్ళి గూడ వెళ్తున్న పవన్ ద్విచక్ర వాహనం బుడ్డెమ్మఖర్జ సమీపంలో బలంగా ఢీకొనడంతో గౌరీశంకర్ చెవి ,ముక్కు నుంచి తీవ్ర రక్త స్రావం జరిగింది.

పాలకొండ సమస్యలపై ముఖ్యమంత్రికి, మంత్రికి వినతి

విశాలాంధ్ర-పాలకొండ : భామిని పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు పాలకొండ పట్టణ టిడిపి అధ్యక్షుడు గంట సంతోష్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు,పాలకొండ సమస్యలను వివరిస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు పాలకొండ నగర పంచాయతీగా ఏర్పడిన తరువాత కూడా పట్టణ ప్రజలకు కనీస మౌలిక వసతులు లేవని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు ప్రస్తుతం పట్టణములో ప్రధానమైనటువంటి సమస్యలను వివరిస్తూ వినతిపత్రంలో పేర్కొన్నారు ఈ సమస్యలను కూటమి ప్రభుత్వ హయాములో పరిష్కరించి పట్టణ ప్రజలకు సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పథంలో నడిపించాలని విన్నవించారు.

భవన నిర్మాణ కార్మికుడు మృతి...

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ మండలం అంపిలి గ్రామానికి చెందిన ఏనుగు తల మల్లేశ్వరరావు 59 శనివారం రాత్రి గుండెపోటుతో మ ృతి చెందాడు నిరుపేద కుటుంబం కావడంతో ఐదు సంవత్సరాల క్రితం తిరుపతి వలస కార్మికుడిగా గ్రామము నుంచి తరలి వెళ్ళిపోయాడు భార్య పద్మావతి తో కలిసి తిరుపతిలో భవన నిర్మాణ పనులు చేసుకుంటున్నారు ఇంతలోనే మరణం సంభవించింది కుమారుడు నర్సింగరావు గ్రామంలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు విరాళాలు సేకరించి మ ృతదేహాన్ని తిరుపతి నుంచి తీసుకొని వస్తున్నారు.

రైతులకు ఇబ్బందులు గురిచేస్తే కఠిన చర్యలు : సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్



విశాలాంధ్ర-పాలకొండ : ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్ హెచ్చరించారు ఆయన ఆదివారం పాలకొండ మండలం తుమరాడ గ్రామములో మారుతి రైస్ మిల్లును సందర్శించి తనిఖీలు చేపటేరు స్టాక్ రిజిస్టర్ ను బియ్యం నాణ్యతను పరిశీలన చేశారు తేమ యంత్రాన్ని నిశితంగా పరిశీలన చేపటెరూ రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయవద్దని మిల్లర్లకు సూచించారు సకాలంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించారు ఆయన వెంట డిడి పల్లా సన్యాసిరావు సిబ్బంది ఉన్నారు.

యువత మత్తుపదార్థాలు జోలికి వెళ్ళవద్దు

విశాలాంధ్ర-సీతానగరం : యువత మత్తు పదార్థాలతో వెళ్ళవద్దని సీతానగరం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ సిఐ పద్మావతి తెలిపారు.జోగమ్మపేటలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయనగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు మద్యం మరియు మత్తు పదార్థాలు వినియోగం వల్ల జరిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించడం

జరిగినదన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారావు, ఈశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులుఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
సోమవారం 08, డిసెంబర్ 2025

సమాజ నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర

మామిడిపల్లిలో సప్తశక్తి సంఘంకి విశేష స్పందన

విశాలాంధ్ర-సాలూరు : మండలంలోనిమామిడి పల్లి శ్రీ సరస్వతీ శిశు మందిర్లో కమిటీ సభ్యులు, ఆచార్యులు నిర్వహించిన సప్త శక్తి సంగం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వక్తల సందేశాన్ని విని ఆనందాన్ని వ్యక్తం చేసారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉదయం పాఠశాల అధ్యక్షులు సువ్వాడ రామ కృష్ణ, ప్రధాన ఆచార్యులు వేముల గౌరి నాయుడుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పై కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యగా మండలంలోని 12గ్రామల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి ముఖ్య అతిథి కేశి రెడ్డి స్వాతి, ముఖ్య వక్త అడ్వకేట్ పద్మావతి, డొంక అన్నపూర్ణ, కరణం రజనీ తదితరులు మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్రే ప్రధానమైనదని, పూర్వం కుటుంబ వ్యవస్థ బలంగా ఉండేదని, కానీ నేడు అందుకు విరుద్ధంగా ఉందన్నారు. వ్యక్తుల మధ్య విభేదాలు, ఈర్ష్య, స్వార్థం పెరిగి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందన్నారు. దీనివల్ల సమాజంలో వింత పోకడలు ఏర్పడుతున్నాయన్నారు. మనదైన సంస్కృతి, సంప్రదాయాలు దెబ్బతింటూ, సనాతన ధర్మానికి నష్టం చేకూరు తొందన్నారు. కావున మహిళలు చైతన్య వంతం కావాలన్నారు. పిల్లలకు పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ కలిగేలా మహిళలే చేయగలరన్నారు. చిన్నారులకు మొదటి గురువు తల్లి అన్న విషయాన్నివిస్మరించరాదన్నారు. కావున ముందు మనం మన కుటుంబం, సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ మన పిల్లలకి వాటి గొప్పతనాన్ని, విలువలను తెలియ జెప్పాలన్నారు. అప్పుడే వారికి కుటుంబం, సమాజం పైన అభిమానం, ప్రేమ కలుగుతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొంతమంది యువకులు సమాజం, బంధువుల పట్ల బాధ్యత లేకుండా ఉంటున్నారని, చెడు సావాసాలకు అలవాటు పడుతున్నారని ఈ విషయాన్ని గుర్తించిన శ్రీ సరస్వతీ విద్యాపీఠం తన పరిధిలో ఉన్న శిశు మందిరాల ద్వారా మహిళలను సమాజం పట్ల చైతన్య వంతులను చేసేందుకు సప్త శక్తి సంగం పేరుతో సమ్మేళనాలు నిర్వహించటం జరుగుతోందన్నారు. అలాగే ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకత గూర్చి, కుటుంబ సభ్యులు కలిసి కట్టుగా భోజనం చెయ్యటం, పెరట్లో కూరగాయలను పండించడం, ఇంటిలో నిత్య దీపారాధన చెయ్యడం వల్ల చేకూరే ప్రయోజనాలు వివరించారు. అదేవిదంగా శిశు మందిరాలు సమాజాన్ని ఉత్తేజ పరిచే ఇటువంటి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా శిశుమందిర్ ఆచార్యుల కృషిని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్య కోసం మన పిల్లలను శిశు మందిరాల్లో చేర్పించాలన్నారు. పాఠశాల కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్

విశాలాంధ్ర-గరుగుబిల్లి: స్క్రబ్ టైఫస్ గురించి భయ పడాల్సిన అవసరం లేదని అయితే సకాలం లో గుర్తిస్తే నయం చేయ వచ్చని...అదే విధంగా భయం వద్దని అప్రమత్తతే మందు అని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడిం చారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆది వారం స్థానిక విలేకరులతో మాట్లా దారు.స్క్రబ్ టైఫస్ అంటే ఇది ఒక బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి "మైట్" అనే చిన్న కీటకం(నల్లి లాంటిది) కుట్టడం వల్ల ఈ బ్యాక్టీరియా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు.ఈ కీటకాలు ఎక్కువగా పొదలు, పచ్చిక బయళ్ళలో ఉంటాయన్నారు.కుట్టిన ప్పుడు ఆప్రదేశంలో నల్లని మచ్చ ఏర్పడు తుందన్నారు.ఈమేరకు ఈవ్యాధి ప్రజలు ఆందోళన చెంద కుండా మందులు వాడాలని ఇందు కు సంబంధించిన మందులు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయ ని వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ పేర్కొన్నారు. జ్వరం అయిదు రోజులు తగ్గని యెడల తనిఖీలు నిర్వహించుకోవా లన్నారు.ముఖ్యంగా ఈవ్యాధిపై అశ్రద్ధ చేయ వద్దని తెలిపారు.ఇప్ప టికే గ్రామ పంచాయతీల పరిధిలోని ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లను అప్రమత్తం చేశామన్నారు. ఏగ్రామములోనైనా స్క్రబ్ టైఫస్ లక్షణాలు కనిపించిన యెడల తక్షణ మే సమాచారం అందించాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరిగింద న్నారు.ఇళ్ల చుట్టూ శు భ్రతతో పాటు ఎలుకలను నియంత్రంచాలన్నారు. వ్యవసాయం పనులు చేసుకునే వారు అప్రమత్తంగా ఉండాలని చేతికి గ్లౌజులు వేసుకో వాలని డాక్టర్ తిరు మలప్రసాద్ సూచించారు.కీటకం కుట్టిన వెంటనే జ్వరం రాదని సుమా రు ఆరు రోజుల నుంచి పదకొండు రోజులు మధ్యలో ఈలక్షణాలు బయట పడతాయని పేర్కొన్నారు. తీవ్రమైన జ్వరం వస్తుం దని జ్వరంతోపాటు విపరీతమైన ఒళ్ళు నొప్పులు, పొడి దగ్గు ఉంటాయ న్నారు.సరి అయిన సమయంలో గుర్తించకపోతే వయసు పైబడిన వారికి,అదే విధంగా షుగరు వ్యాధి గ్రస్తులకు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఇది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందన్నారు.స్క్రబ్ టైఫస్ ప్రాణాంతక వ్యాధి కాదని అయితే నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రమా దమని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొ న్నారు.

కిటకిటలాడిన జోగంపేట రిసార్ట్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగంపేటగ్రామంలో రాష్ట్రీయరహదారికి పక్కనే ఉన్న ఎస్ ఎస్ రిసార్ట్ ఆదివారంనాడు కిటకిటలాడింది. పిల్లలు, పెద్దలు, మహిళలు,యువతీయువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అన్నివర్గాల వారు మానసిక ఆనందం కోసం ఆదివారం ఇక్కడకు విచ్చేసి ఆనందంగా గడిపారు. రిసార్ట్లో పచ్చని వాతావరణం, చెట్లు పూలమొక్కలతో దీని వాతావరణం అందరిని ఆకట్టుకుంటుంది. దీంతోపాటు వనసమారాధన మహోత్సవ కార్యక్రమాలను చాలా ప్రాంతాల నుండి విచ్చేసి నిర్వహించారు. రిసార్ట్లో గల పెద్దలస్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్ స్విమ్మింగ్ పూల్, రైన్ డాన్స్, ప్రీ వెడ్డింగ్ షూట్, బుల్ రైడ్ గేమ్, పిల్లల బోటింగ్, ఉయ్యాల ఊగడం తదితర వాటన్నింటిని వారంతా ఉపయోగించుకుని ఆనందంగా గడిపారు. రిసార్ట్ లో అన్ని వర్గాల వారికి అనుకూలమైన వాతావరణంతో పాటు వారికిమానసిక ఆనందాన్ని కల్పించే మౌలిక వసతులను ఏర్పాటుచేసి వారు రోజంతా ఆనందంగా గడిపేవిధంగా తగు చర్యలు చేపట్టినట్లు రిసార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మరిశర్ల రామారావు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని అందరికీ ఈరిసార్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

గుండె ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉంటే మనల్ని మనం కాపాడుకోవచ్చు

ఏఎస్ఐ మహేష్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: మనల్ని మనం కాపాడుకోవాలంటే గుండె ధైర్యం కావాలని ఎల్విన్ పేట ఏఎస్ఐ మహేష్ అన్నారు. మనల్ని మనం కాపాడుకోవడానికి మనకేదో మార్షల్ ఆర్ట్స్ మాత్రమే రానవసరంలేదని, కానీ మనలో గుండె ధైర్యం ఆత్మవిశ్వాసం ఉంటే ఎలాంటివాడినైనా మనకంటే పొడవున్నా, లావున్నా ఓడించవచ్చని ఏఎస్ఐ మహేష్ అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 పిఓ రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం జె కె పాడు గ్రామంలో సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో భాగంగా మహేష్ పిసి కాంతారావు పాల్గొన్నారు. కృషి పట్టుదలతో చదివితే ఎలాంటివారికైనా ఉన్నత ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులకు చైతన్యపరిచారు. అలాగే స్థానిక విపత్తుల అగ్నిమాపక నివారణ సంస్థ (అగ్నిమాపక కేంద్రం) ఎస్ ఐ శ్రీ సింహాచలం హాజరై ప్రకృతి విపత్తుల నుండి ఎలా కాపాడుకోవాలో వివరించారు. ఎలక్ట్రిక్ ఫైర్ ని ఎలా ఏర్పాలో ఆయిల్ ఫైర్ ని ఎలా ఆర్పాలో తుఫాన్ లు నుంచి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు ఎలా కాపాడుతున్నాయో వివరించారు. సిబ్బంది ప్రవీణ్ ఎన్ ఎస్ ఎస్ పి ఓ రామయ్య వాలంటీర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆదివాసీ సమస్యలపై అక్షర బాణమే 'దుర్ల'

విశాలాంధ్ర-కురుపాం : ఆదివాసీ సమస్యలు పై అక్షర బాణమే "దుర్ల " అని ప్రముఖ రచయిత రౌతు బంగారు నాయుడు అన్నారు. ఆదివారం సాయంత్రం కురుపాం స్నేహకళా సాహితి భవనం లో దుర్ల పుస్తక పరిచయం నిర్వహించారు. ఈసందర్భంగా రచయిత బంగారు నాయుడు మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలపై నిర్భయంగా గళమెత్తిన కవితా సంకలనమే దుర్ల అని ప్రముఖ రచయిత రౌతు బంగారు నాయుడు అన్నారు. కురుపాం స్నేహకళా సాహితీ ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సమావేశం లో బంగారు నాయుడు మల్లి పురం జగదీష్ రాసిన దుర్ల అనే కవితా సంకలనాన్ని పరిచయం చేసారు. ఈ పుస్తకం లో గిరిజన సంప్రదాయాలు, సమస్యలు, ఈ ప్రాంత దోపిడీ, రిజర్వేషన్ ల గురించి రచయిత నిర్మొహమాటం గా తన గళాన్ని వినిపించారని అన్నారు. సమావేశం లో రచయిత మల్లి పురం జగదీష్, తెలుగు అధ్యాపకులు నడికట్ల మురళీ కృష్ణ, ఆకుల జగదీష్, అందవరపు కోటేశ్వరరావు, గోవింద కృష్ణరావు తదితరులు ప్రసంగించారు.

నూతన సంవత్సర క్రైస్తవ క్యాలెండర్ ప్రతి ఇంట వెలుగుల నింపే ఆత్మీయ సాధనం కావాలి

విశాలాంధ్ర-చింతపల్లి : 2026 నూతన సంవత్సర క్రైస్తవ క్యాలెండర్ ప్రతి ఇంటా సువార్త వెలుగులు నింపే ఆత్మీయ సాధనంగా మారాలని ఎలో హిమ్ హేల్రోయి పాస్టర్ గిద్యోన్ అన్నారు. మండలంలోని అంతర్ల గ్రామంలో 2026 నూతన క్రైస్తవ క్యాలెండర్ ను సంఘ పెద్దలు, సంఘ సభ్యులతో కలసి ఆదివారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన క్రైస్తవ క్యాలెండర్ కేవలం తేదీలు చూపే సాధారణ క్యాలెండర్ గానే గాక, ప్రతి ఇంటా సువార్త వెలుగులు నింపే ఆత్మీయ సాధనంగా మారాలన్నారు. ఈ క్యాలెండర్ ఉన్న ప్రతి గృహం ఏసుక్రీస్తు ఆశీర్వాదంతో నిండిపోవాలన్నారు. 2026 సంవత్సరంలో ప్రతి కుటుంబం యేసు క్రీస్తు సన్నిధిలో అత్యధికమైన మేలులు పొంది, ఆత్మీయంగా బలపడాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

క్షతగాత్రులపై మానవత్వం చాటుకున్న పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండలోని పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ముగించుకుని ఇంటికి వెళ్తుండగా తలవరం కూడలి వద్ద రెండు ఆటోలు ఢీకొని ఆక్సిడెంట్ అయిన విషయాన్ని గుర్తించిన జయకృష్ణ, వెంటనే తన వాహనాన్ని నిలిపివేసి క్షతగాత్రులకు స్వయంగా ఫస్ట్ ఎయిడ్ నిర్వహించి అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించి వాళ్ళొచ్చేవరకు సంఘటన స్థలంలోనే ఉండి దగ్గరుండి క్షతగాత్రులను పాలకొండఏరియా ఆసుపత్రికి పంపించిన శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ పాలకొండ ఏరియా ఆసుపత్రికి సమాచారం అందించి మెరుగైన వైద్యం అందించాలని కోరిన నిమ్మక జయకృష్ణ

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

- సంక్షేమ పథకాలు అమలుపై దృష్టి సారించాలి

- డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని 21 సచివాలయాలఉద్యోగులు సమయపాలన పాటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలపై దృష్టి సారించాలని డిప్యూటీ ఎంపీడీవో మరిశర్ల ప్రసాద్ తెలిపారు. రెండురోజులక్రితం జామి మండలం నుండి పదోన్నతిపై సీతానగరం డిప్యూటీ ఎంపీడీవో గా విచ్చేసిన ఆయన సచివాలయాలను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో అందరి సహాయ సహకారాలతో సక్రమంగా తన విధులను నిర్వహిస్తూ సచివాలయాలను పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా తనవంతు కృషిచేస్తానన్నారు.

విద్యతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోండి

చినమేరంగి కళాశాల ప్రిన్సిపల్ సవరపు రమణ

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: చదువుతోపాటు సేవాభావాన్ని ప్రతి ఒక్క విద్యార్థి కలిగి ఉండాలని చిన మేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సవరపు రమణ అన్నారు. శనివారం మండలంలోని తాళ్ళడుమ్మ పంచాయతీ చంద్రశేఖర రాజపురం గ్రామంలో జరిగిన జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తనుఊడ్చి ఆవరణను రోడ్లను శుభ్రం చేసి కాల్చి వేశారు. కాగా ఈ కార్యక్రమం వారం రోజులు పాటు జరుగుతుందని ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసే విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్1 ప్రోగ్రాం డైరెక్టర్ సంజయ్ కుమార్ చావడ కళాశాల అధ్యాపకులు రాధాకృష్ణ వి కేజీ మహారాణా గౌరీ శంకర్ పతివాడ శ్రీను చంద్రశేఖర రాజపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శివ మరియు అధిక సంఖ్యలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనసమారాధన

విశాలాంధ్ర-బెలగాం/సీతానగరం: పార్వతీపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వన సమారాధన మహోత్సవం లయన్స్ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక సమావేశం ఆదివారం సీతానగరం మండలం జోగింపేట రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. చింతల చలపతిరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆహ్లాదాన్ని పంచేందుకు నిర్వహించిన ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇలాంటి కలయిక వలన మానసిక ప్రశాంతత పెంపొందించేందుకు దోహదపడుతుందని డా. చలపతిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం లయన్స్ క్లబ్ కార్యదర్శి బి.వి.ఎస్ నాయుడు, కోశాధికారి తూముల శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు బి.ఎస్.బి రావు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు చుక్క భాస్కరరావు, డా. పి.జె నాయుడు, బోటు అప్పలనరసయ్య, కొల్లి తిరుపతిరావు, పెంటపాటి సూర్యారావు, బడే గౌరినాయుడు, మాదాక్రిష్ణమూర్తి, అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యుల కుటుంబీకులు పాల్గొన్నారు.

ప్రత్యేక సేవా శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం సాయిరాం డిగ్రీ కళాశాలలో గల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 దత్తత గ్రామం పార్వతీపురం మండలం ఎంఆర్ నగరం గ్రామంలో ప్రత్యేక సేవా శిభిరాన్ని శనివారం 7వ రోజు చివరి రోజు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వి. లక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో వారం రోజులుగా తమ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలు స్వచ్ఛంద కార్యకలాపాలు నిర్వహించినట్లు తెలిపారు. వాలంటీర్లు వారి వ్యక్తిత్వం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి మరియు శ్రమ గౌరవ స్ఫూర్తిని ప్రోత్సహించడానికి సహాయపడతాయని తెలిపారు. గ్రామంలో ప్రజలకు మద్యపానం, ధూమపానంపై అవగాహన కల్పించామని, స్వచ్ఛ భారత్, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్, ఎన్ఎస్ఎస్ పిఓ జి. ఆశ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం విమర్శించే అర్హత వైసిపికి లేదు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంటే దానిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఒళ్ళు కాల్చుకుంటున్నారని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మొన్న జరిగిన పాలకొండ నియోజకవర్గం భామిని మండలంలో జరిగిన పేరెంట్స్ మెగా టీచర్స్ మీటింగ్ 3.0 విద్యాశాఖ మంత్రి లోకేష్, సీఎం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే పాములు పుష్పశ్రీ వాణి మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే జగదీశ్వరి ఖండించారు. కరోనా సమయంలో గత వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయల చేత వైన్ షాపుల్లో సెక్యూరిటీ గార్డుగా ఉంచడం, స్కూల్ బాత్రూం దగ్గర ఫొటోస్. ఇలాంటి పనులు చేయించిన తీరు సమాజానికే సిగ్గుచేటు అన్నారు. దైవం లాంటి గురువుకు మర్యాద ఇవ్వకుండా అవమానించడం బాధాకరం అన్నారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను గౌరవించడంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. అలాగే చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న వారికి ఉపాధ్యాయులగా నియమించాలని సంకల్పంతో డిఎస్సి పోస్టులను భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ప్రతిపక్షంలో కూటమి ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని విమర్శించడం వైసిపి కి అలవాటుగా మారిందని విమర్శించారు.

శక్తి టీంలు అవగాహన కార్యక్రమం నిర్వహింపు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం ఎఎస్పీ, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ మనీషా వంగలరెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్ 1&2 పోలీస్ అధికారులు, సిబ్బంది ఆదివారం పార్వతీపురం పట్టణ పరిధిలో గల ప్రభుత్వ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్, పోక్సో చట్టం 2012, గుడ్ టచ్, బాడ్ టచ్, నిర్భయ చట్టం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏదైనా భయం/తప్పు స్పర్శ ఎదురైతే "నో" చెప్పాలని, వెంటనే టీచర్లకు లేదా తల్లితండ్రులకు లేదా పోలీసులకు చెప్పాలని సూచనలు చేసి మహిళలు మరియు బాలికల భద్రత కోసం రూపొందించిన ఎమర్జెన్సీ సేఫ్టీ యాప్ శక్తి యాప్ అని ఇది మహిళల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అందిస్తున్న అత్యవసర భద్రతా యాప్ అని ప్రమాద పరిస్థితిలో ఎస్ఓఎస్ బటన్ నొక్కితే, వెంటనే పోలీసులకు లొకేషన్ చేరుతుందని, ఏ సమయంలోనైనా సహాయం పొందడానికి ఉపయోగపడుతుందని ఈ యాప్ రోజు 24 గంటలు, వారంలో 7 రోజుల పాటు అందుబాటులో ఉంటుందని తెలిపారు. 1091 (ఉమెన్ హెల్ప్ లైన్), 100 (పోలీసు) వంటి నంబర్లు గుర్తుంచుకోవాలని

తెలిపారు. ప్రతి మహిళ, విద్యార్థిని తమ మొబైల్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని నేడే రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శక్తి టీం ఇంచార్జి, ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, మహిళా కానిస్టేబుళ్లు, రామలక్ష్మి, నిర్మల, శక్తి టీమ్ 1, 2 పాల్గొన్నారు.

చట్టంలో ఉన్న ప్రకారం పరిహారం ఇవ్వండి

ఆర్అండ్ఆర్‌కి అదనంగా 25%, ఇంటికి ఒక ఉద్యోగం లేదా 10 లక్షల పరిహారం

2022 ఎస్ఎస్ఆర్ ఇంటి ధర 6,46,000 ఇవ్వాలి

గ్రామసభలో గ్రామస్తుల తీర్మానం

విశాలాంధ్ర-కూనవరం : పునరావాసం పరిహారం వన్ టైం సెటిల్మెంట్ లకు సంబంధించి ఆదివారం కూనవరం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో గ్రామస్తులు పలుకీలక అంశాలకు సంబంధించి ఏకగ్రీవతీర్మానం చేశారు.పోలవరం పరిహారం పునరావాస చట్టం 2013లో పొందుపరిచిన విధంగా నిర్వాసితులు జిల్లా మారి, వేరే జిల్లాకి పునరావాస కాలనీలకి వెళ్లేటువంటి సందర్భంలో వాళ్ళకి ఇచ్చే ఆర్ఎస్ఆర్ ప్యాకేజీ 630000 రూపాయలకు 25 శాతం అదనంగా 1,60 వేల రూపాయలు ప్రతి పిడిఎఫ్ కుటుంబానికి ఇవ్వాలని చట్టంలోనే ఉందని అది కలిపి ఇవ్వాలని అన్నారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఒక ఉద్యోగం లేదా ఐదు లక్షల రూపాయలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం జీవో చేసిందని కానీ 2016 లెక్కల ప్రకారం ఇచ్చేటువంటి ఐదు లక్షలు ఇప్పుడు సరికాదని, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా 2022 ఇన్ఫ్లేషన్ ప్రకారం 10 లక్షలు ఒక్కో కుటుంబానికి ఇవ్వాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఇక గృహ నిర్మాణానికి ఇచ్చేటువంటి రెండు లక్షల 85 వేల రూపాయలు 2016 ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం ఒక స్క్వేర్ ఫీట్ కి 750 రూపాయలుగా నిర్ణయించారని, కానీ 2022 ధరలు దృష్టిలో పెట్టుకొని, దేశంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ఫ్లేషన్ 5.42% నిత్యవసర వస్తువుల ఇన్ఫ్లేషన్ 6% మెడికల్ ఇన్ఫ్లేషన్ 14% గా ఉన్న కారణంగా 2022 ఇన్ఫ్రాస్ట్రక్చర్ ధరలు ఒక స్క్వేర్ ఫీట్ కి 1700 రూపాయలుగా ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నందున 380 స్క్వేర్ ఫీట్ లో కట్టే పునరావాస కాలనీ గృహానికి ఇల్లు వద్దనుకుని వన్ టైం సెటిల్మెంట్ చేసుకునే నిర్వాసితులకు 380 బై 1700 రూపాయలు అనగా 646000 రూపాయలు ఇల్లు వద్దనుకున్న ప్రతి నిర్వాసితుడికి చట్ట ప్రకారం ఇవ్వాల్సిందేనని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. చట్టంలో పొందుపరిచిన అంశాలు మాత్రమే అడుగుతున్నామని అవి అమలయ్యేలా చూడాలని, సర్వం త్యాగం చేసే నిర్వాసితులు అందరికీ న్యాయం జరగాలని ఏకగ్రీవ తీర్మానం చేసి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, ఎంపీపీ బందారు సాంబశివ, సబ్ కలెక్టర్ సిసి దుర్గాప్రసాద్, తాసిల్దార్ ధర్మేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.